***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-30-9, Akulavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# CPI(M) - CPI

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 04 మార్చి, 2023.

**ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు మానుకోవాలి**

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. సకాలంలో జీతాలు చెల్లించాలి**

**9 – 10 తేదీలలో ధర్నాలకు సిపిఐ(ఎం) – సిపిఐ పిలుపు**

ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడాన్ని సిపిఐ(ఎం) – సిపిఐ రాష్ట్ర కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు మానుకోవాలని, సకాలంలో జీతాలు చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక చర్యలను నిరసిస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు మద్దతుగా మార్చి 9,10 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నాము.

2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారం రోజులలోపు సిపిఎస్ రద్దు చేస్తానని సిఎం జగన్ హామీ ఇచ్చారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకపోగా గత సంవత్సర కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలోచెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ నెల ఇప్పటికీ 60 శాతం మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదు. డిఎలు చెల్లించడం లేదు. డిఎ బకాయిల ఊసెత్తడం లేదు. ఆఖరికి వారి ఖాతాల్లో నిలువ ఉన్న సొమ్ము నుండి పెట్టుకునే లోన్లు కూడా సుమారు 3 వేల కోట్ల రూపాయలు గత రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులపై తీవ్ర నిర్బంధాన్ని, అణచివేతను ఉపయోగిస్తూ అరెస్టులు, షోకాజ్ నోటీసులతో నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొన్నారని షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. ఎస్‌సిఆర్‌టి డైరెక్టరుగా ఉన్న ప్రతాపరెడ్డి కడప ఆర్‌జెడి సహా కొందరు ఉన్నతాధికారులు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతుంటే కట్టడి చేయలేని ప్రభుత్వం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయులను పాల్గొనకూడదని ఆదేశించడం గర్హనీయం.

ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలకు పిలిచి మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం భయపెట్టి నిర్బంధాన్ని ప్రయోగించడం సరికాదు. పాఠశాలల పర్యవేక్షణ పేరుతో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను మానసికంగా వేధింపులు గురి చేస్తుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా వస్తుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన కక్ష సాధింపు ధోరణిని విడనాడి సిపిఎస్ రద్దుతో సహా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణం నెరవేర్చాలి. ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురి చేయటాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేస్తున్నాము.

Ramakrishna

**(కె.రామకృష్ణ)**
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

**(వి.శ్రీనివాసరావు)**
సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి